ప్రతిరోజూ చదువుతూ ఉంటే నీవు నాతో మాట్లాడుతున్నంత ఆనందంగా వుంటుంది.

నీవు జ్ఞాపకం వచ్చిన రోజున, నీ మధుర స్మృతులు నా మదిలో కదలాడుతూ నిద్ర పట్టని రోజున నీ పేరునే... అని నా మనసులో స్మరించుకుంటు నిద్రిస్తూ ఉంటే, ప్రత్యక్షంగా చిరునవ్వులతో నీ ప్రతిరూపమే నా కళ్ళలో కనిపిస్తుంది. నిజంగా ఎంత గొప్పది తను ప్రేమించిన వ్యక్తి ఎంత దూరాన ఉన్నా తన ప్రతిరూపాన్ని పదిలంగా చూపగలిగేది. గుండెలో ఎంతో విజయాన్ని సాధించినంత సంతోషాన్ని కలిగించేది. ప్రేమకు విలుక కట్టలేము. ప్రేమ విలువ కట్టలేనిది. మన ప్రేమ విలువకు నీవు ఇచ్చిన చివరి బహుమతి ఓకే. నా జన్మలో మరచి పోలేనిది. మరచి పోలేని మరువలేని నిన్ను నా గుండెలో ఎన్నటికీ, ఎప్పటికీ పదిలంగా దాచుకుంటాను. ఎక్కడ ఉన్నా, నీవు ఎంత దూరాన వున్నా నీవు సుఖముగా ఉండాలనే కోరుకుంటున్నాను.

ప్రియ! నీవు ఏనాటికైనా ఈ 'మయూరి' పత్రిక చదువుతావని నా ఈ లేఖ, ప్రేమలేఖ, ఆనాడు నీతో చెప్పలేక, ఈనాడు ఈ విధముగా తెలుపుతున్నాను ఈ లేఖలో.

నీ

ఆల్లంపల్లి కళ్యాణ్‌కుమార్, నల్లగొండ.

## కాలంతో స్నేహం చేస్తూ నీకోసం

నా హృదయ దేవత మోలి,

రెండు వసంతాలను సుందర, సుమధుర క్షణాలుగా ఆ సృష్టికర్త సృష్టించని, ప్రకృతిని నీవు నాకోసం సృష్టించావు కదూ! ముత్యపు చిప్పనుండి వెలువడిన ముత్యంలా నా కోసం నీవు వెలిసావు. నింగిలోని తారలా, కడలిలోని అలలా ఈ భువి మీద నాతో కలిసిపో. నీ మొదటి చూపుతోనే నా హృదయంలో సృష్టించావు క్రొత్త శక్తిని.

ఉదయ భానుడితో పోటిపడుతూ కాలంతో స్నేహం చేస్తూ నీ కోసం వేచి యున్నాను. భూభ్రమణం వలే నేను నీ చుట్టూ భ్రమణం చేస్తున్నాను. నీ కళ్ళతోనే నాకు లిపిలేని మూగభాషను నేర్పారు. అందులో ఎన్నో మనోభావాలను కూర్చినావు. ఈ విశ్వంలో ఏవి వర్ణించలేని. చెప్పలేని మన మూగభాషను మనం కళ్ళతోనే కొనసాగిస్తున్నాము. చిగురు లేతాకు లాంటి నీ పెదవులనుండి, నీ మధురస్వరం నుంచి నీ పలుకులును, నీ చెంతను చేరి వినాలని నా 'హృదయకాంక్ష, ఎప్పుడు తీర్చెదవు ప్రియా! నీకు తెలుసా! 'మోలి' అంటే ఆంగ్లంలో అల్లరి మూక అని అర్థం. మా అల్లరి మూక స్నేహితులతో నీవు నాయకురాలివై నన్ను వేధిస్తున్నావు ఇది నీకు తగునా?

నీవు నాకోసం చిందించే చిరునవ్వు చిరకాలం నాకే చెందాలని నా చిరువాంఛ. నీ హృదయమనేడి బృందావనంలో ఈ చిరుమొక్కను పెంచవూ! ప్రతిక్షణం నీదరి చేరాలని వుంది దూరం కావని చెప్పు మోలి. వర్షం కోసం వేచిచూసే చాతక పక్షిలా నీకోసం, ఆ సమాధానం కోసం వే[చి] వుంటాను. నీ వెలుగు కోసం నేను క్రొవ్వొత్తిలా కరిగిన చింతించను. సమాధానం ఆలస్యం చేయవ[ని] ఆశిస్తున్నాను.

ఇట్లు
నీ ఆరాధకుడు
కె.యం.రెడ్డి, బి.పల్లె.

మినీకథ

# మోడల్ మాన్



గోడమీద ఆల్విన్ గడియారం ఐదుగంటలు కొట్టింది. యు.ఫోమ్ బెడ్ మీద పడుకుని వున్న గంగాధర్‌కు మెళకువ వచ్చింది. బద్ధకంగా వళ్ళు విరుచుకుంటూ బెడ్ క్రింద వున్న బాటా స్లిప్పర్స్ వేసుకుని అప్పటిదాకా అవిరామంగా తిరుగుతున్న ఉషా ఫ్యానుకు విశ్రాంతి కల్పించి బాత్రూమ్‌కు దారి తీశాడు.

కాల్గేట్ బ్రష్‌పైన ప్రామిస్ పేస్టు వేసుకుని దంతధావనం గావించి మఫత్‌లాల్ టర్కీ టవల్‌తో ముఖం తుడుచుకుని హాలులోకి వచ్చాడు.

స్విచ్ బోర్డులోని ఏంకర్ స్విచ్‌ని ప్రెస్ చేసి పైన వున్న ఖేతాన్ ఫ్యానుకు పని కల్పించాడు. టీపాయ్ మీదవున్న ఉదయం పేపరందుకుని చదవటం మొదలు పెట్టాడు. ఈలోపు కిచెన్‌లో నుండి గుమగుమలాడే గ్రీన్‌లేబుల్ కాఫీ పట్టుకు వచ్చింది భార్య రమణి. కాఫీ రుచిని ఆస్వాదిస్తూ ఉదయం పేపర్ను మడిచి 'మయూరి' వీక్లీ నందుకున్నాడు. గోల్డ్‌ఫ్లేక్ కింగ్‌సైజు సిగరెట్టుని, శ్రీ మ్యాంగోస్ అగ్గిపెట్టెలోని అగ్గిపుల్లతో ముట్టించి, క్రేన్ సుపారీని చప్పరిస్తూ మయూరిలోని సరసమైన కథలు చదివి షేవింగుకు బయలుదేరాడు.

7 క్లాక్ రేజరుతో రైడర్స్ బ్లేడు పెట్టి, గోద్రేజ్ క్రీముని పామోలివ్ బ్రష్‌తో సుతారంగా గడ్డానికి పూసుకుని షేవింగు కానించి తదనంతర ఓల్డ్‌స్పైస్ గ్రీన్ లోషన్‌ని పట్టించి స్నానా[నికి] బయలుదేరాడు గంగాధర్.

సుమధుర పరిమళాలు వెదజల్లే చింతా[మణి] సోపుతో స్నానమాచరించి బొంబేడయింగ్ టవ[ల్] చుట్టుకుని డ్రెస్సింగ్ రూములోనికి వచ్చా[డు] గంగాధర్.

ప్రీమియర్ ఫుల్ డ్రాయర్ వేసుకుని, రేమాండ్ ప్యాంటు తొడుక్కుని, దానికి మ్యాచింగ్ గ్వా[లి]యర్ షర్టు వేసుకున్నాడు. తలకు బ్రిల్ క్రీము పట్టించి, మ్యాస్టార్ దువ్వెనతో తల దువ్వు[కు]న్నాడు. క్లియరసిల్ క్రీముని మొహానికి రాసుకుని పాండ్స్ టాల్కమ్ పౌడరునద్దుకున్నాడు. బాటా షూస్ వేసుకుని, హీరో పెన్ను పాకెట్[లో] పెట్టుకుని, టైటాన్ వాచ్‌ని చేతికి పెట్టుకుని, త[న] మారుతి 800సి.సి. కారు దగ్గరకు వచ్చాడు. ఈ లోపులో భార్య రమణి పిల్లల్ని స్కూలుకి రడీచే[సి] కారు దగ్గరకు తీసుకొచ్చింది. పిల్లలిద్దరినీ డా[న్] బాస్కో స్కూలులో డ్రాప్ చేసి తన మోడరి[న్] ఆఫీస్‌కు వెళ్ళిపోయాడు ద టీజ్ మోడల్ మా[న్] గంగాధర్.

—గరికపాటి బాలగంగాధర్ తిలక్